ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 17
సంచిక : 96
పేజీలు : 3
శనివారం, డిసెంబర్ 13, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## సైన్స్ ఫెయిర్ విజయవంతానికి కృషి చేయండి

**-జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్యజైని**



**టి మీడియా,డిసెంబర్ 12, ఖమ్మం:** ఈనెల 20, 21 తేదీలలో ఎస్ ఎఫ్ ఎస్ హైస్కూల్ బల్లేపల్లి నందు జరిగేటువంటి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ కోసం ఏర్పాటు చేసిన కమిటీ కన్వీనర్ల మరియు సభ్యుల సన్నాహక సమావేశం ఈరోజు సైన్స్ మ్యూజియంలోని సెమినార్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులు అన్ని మేనేజ్మెంట్ల ప్రధానోపాధ్యాయులు మరియు సైన్స్ టీచర్లు బాగా కృషిచేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. అదేవిధంగాకమిటీ కన్వీనర్లు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కమిటీ సభ్యులు ఇది తమ సొంత కార్యక్రమంలా భావించి పాల్గొనాలని

మిగతా 6లో

# ఓటర్లు లేని చోట ఎన్నికలు

## ఓసీ విస్తరణలో వెంకటేష్ ఖని మాయం



### -14వ తేదీన పోలింగ్

**టీ మీడియా, డిసెంబర్ 11, భద్రాద్రి కొత్తగూడెం :** సింగరేణి ఓసీ విస్తరణలో అక్కడ ఊరు మాయం అయింది. దీంతో అక్కడ ఉన్న కుటుంబాలు తలోదిక్కయ్యాయి. కానీ ఇప్పుడు ఆ గ్రామానికి ఎన్నికలు వచ్చాయి. మరి ఎవరు పోటీ చేస్తున్నారు. ఎవరు బరిలో ఉన్నారు. పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం ఎక్కడ చేస్తున్నారు అనేది విచిత్ర పరిస్థితి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం వెంకటేష్ ఖని గ్రామం. అక్కడ 183 జనాభా, 179 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం 79 కుటుంబాలు. గత మూడేళ్ల క్రితం ఆ గ్రామం ఓపెన్ కాస్ట్ ద్వారా బొగ్గు వెలికితీత కోసం సింగరేణి ఓసీ ఏర్పాటు చేయబోతుంది. దీంతో ఆ గ్రామాన్ని అధికారులు ఖాళీ చేయించాల్సి వచ్చింది. అప్పటికే చాలామంది తలోదారి చూసుకున్నారు. కానీ సింగరేణి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో కొంత స్థలాన్ని వారికి కేటాయించడంతో ప్రభుత్వం వారికి స్థలాలను ఇచ్చింది. అయితే ఇంటి నిర్మాణాలు జరగలేదు. దీంతో అక్కడ ఉన్న కుటుంబాలు వేరే ప్రాంతాలకు తరలి వెళ్లిపోయాయి. ఎక్కడ ఉంటున్నారంటే కొంత మంది అడ్రస్ తెలిసినా మరికొంత మంది అడ్రస్ తెలియడం లేదు.

**ఆ ఊరిలో ఇప్పుడు ఎన్నికలు**

మూడేళ్ల క్రితమే అక్కడ ఊరు లేదు. కుటుంబాలు చుంచుపల్లి మండలంతో పాటు పట్టణ ప్రాంతాల్లో అద్దె నివాసాల్లో ఉంటున్నట్లు అధికారులు గుర్తించారు. కాని పూర్తి సమాచారం అధికారుల వద్ద లేదు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు వచ్చాయి. అధికారులు తప్పిదంతో వాళ్లకి ఓట్లు కూడా వచ్చేశాయి. కాని అక్కడ ఊరు లేదు. నాయకులకు పదవులు కావాలి కాబట్టి సర్పంచ్, వార్డు మెంబర్లకు పోటీ చేసేందుకు ఓటర్ల జాబితాలో వ్యక్తులను రప్పించుకుని నామినేషన్లను వేయించారు. సర్పంచ్ పదవికి ముగ్గురు, 4 వార్డులకు 10 మంది అభ్యర్థులను బరిలో ఉంచారు. రెండవ విడత పోలింగ్ జరగాల్సి ఉంది. ఓటర్లు ఎక్కడ ఉన్నారో తెలియదు. ప్రచారం ఎవరు ఎక్కడ చేస్తున్నారో తెలియదు. మరి పోలింగ్ రోజు ఈ 14వ తేదీన ఓటర్లను ఎవరు తీసుకు వస్తారంటే ఎవరికి అంతుచిక్కని విషయం.

**ఊరులేని చోట ఓట్లెందుకో**

అసలు అక్కడ ఊరు లేదు. కాని ఓటర్ల జాబితాలో మాత్రం అక్కడ ఓటర్లు ఉన్నట్లు లెక్కలు చూపిస్తున్నారు. మూడేళ్ల క్రితం అక్కడ నుండి జనం బయటకు వెళ్లిపోతే ఓటర్ల సవరణలో వాళ్లను ఎందుకు వేరే ప్రాంతాలకు షిఫ్ట్ అయినట్లు చూపించలేదో అర్థంకాని విషయం. మరి అధికారులకు తెలుసా లేక అసలు అధికారులు ఆ గ్రామానికి ఇంత వరకు వెళ్లలేదా. ఎన్నికల అధికారులు చేర్పులు మార్పుల సవరణలో వారి విషయం ఎందుకు మరిచి పోయారో అంతుచిక్కని విషయంగా మిగిలిపోయింది. నాయకులు పంచాయతీని దక్కించుకోవడం ఓటర్లను అక్కడ ఉంచారా లేక పంచాయతీకి నిధులు వస్తే మింగేయాలనా అర్థంకాని విషయం.



మిగతా 3లో

# ఎన్నికల పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**టి మీడియా,డిసెంబర్ 12, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలీకాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. మొదటి విడత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రెండవ విడతలో ఎటువంటి లోపాలకు తావులేకుండా ఖచ్చితమైన ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి తాగునీరు, భోజనం, విద్యుత్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు మరియు ఇతర ఎన్నికల సామగ్రిని నిర్ణీత ప్రకారం పోలింగ్ కేంద్రాలకు సమయానుసారంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాగ్రి తరలింపుకు అవసరమైన వాహనాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, ఏదైనా ఆలస్యం చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఏర్పడకుండా తగిన ఏర్పాటు చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలన్నారు. ప్రతి ఓటరును రిజిస్టర్‌తో సరిపోల్చి ధృవీకరించిన తరువాతే ఓటు వేయడానికి అనుమతించాలని, దొంగ ఓట్లకు ఎట్టి పరిస్థితుల్లో చోటు ఇవ్వకూడదని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను




తప్పనిసరిగా అమలు చేసి, వీడియో కెమెరాలు బ్యాలెట్ బాక్సులను నిరంతరం పర్యవేక్షించే విధంగా అమర్చాలని సూచించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను తరలించేందుకు అవసరమైన వాహనాలు ముందుగానే సిద్ధంగా ఉంచి, నిర్ణీత రూట్‌మ్యాప్ ప్రకారం తరలించాలన్నారు.

కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు,

మిగతా 3లో

# రెండవ విడత సర్వం సిద్ధం

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**టి మీడియా,డిసెంబర్ 12,ఖమ్మం:** రెండవ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల పరిధిలో ఉన్న 183 గ్రామ పంచాయతీలు, 1686 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్లు స్వీకరించామని అన్నారు.

ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదని, 23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 160 గ్రామ పంచాయతీలకు మొత్తం 451 మంది, 1379 వార్డులకు మొత్తం 3352 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు. ఈ నెల 14న ఆదివారం రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 2023 బ్యాలెట్ బాక్సులు, 1831 పోలింగ్ అధికారులు, 2346 మంది ఓపిఓ లను సిద్ధం చేశామని అన్నారు.రెండవ విడతలో 28 లొకేషన్స్ లో 304 క్రిటికల్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ సిసి కెమేరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పటిష్ట బందోబస్తు చేపట్టామన్నారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 51 వేల 327 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నట్లు, ఇందులో లక్షా 21 వేల 164 మంది పురుష, లక్షా 30 వేల 156 మంది మహిళా, 7 గురు ఇతర ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఓటుహక్కు

మిగతా 3లో



## నల్ల బెల్లం ,పటిక ,నాటు సారా.

**- పట్టుకున్న పోలీసులు --ఎస్సై రమేష్ బాబు**

**టి మీడియా డిసెంబర్ 12 నెల్లికుదురు:**నల్ల బెల్లం,పటిక,నాటు సారా అక్రమ తరలింపున కు పాల్పడుతున్న బొలెరో వాహనాన్ని ఎస్సై చిర్ర రమేష్ బాబు నేతృత్వంలో పోలీసులు మాటు వేసి పట్టుకున్న ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. బీదర్ నుంచి మహబూబాబాద్ కు బొలెరో పికప్ వాహనంలో నల్ల బెల్లం పట్టిక నాటు సారా తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మాటు వేసి శుక్రవారం సాయంత్రం వాహనాన్ని పట్టుకున్నామన్నారు.10 క్విం. నల్ల బెల్లం,50 కిలోల పటిక,10 లీటర్ల నాటుసారా బొలెరో వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సంబంధిత డ్రైవర్ నుంచి వివరాలు తెలుసుకోగా యాదాద్రి భువనగిరి జిల్లా వెలువర్తి గ్రామానికి చెందిన ఎట్ట బోయిన మహేష్, తొర్రూర్ కు చెందిన జాటోతు నవీన్,సురేష్ లు వాహనంలో సంబంధిత బెల్లం పట్టిక సార తీసుకురమ్మనగా తరలిస్తున్నట్లు చెప్పారు. దీంతో మహేష్,నవీన్,సురేష్ ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

## చికిత్స పొందుతూ అంగన్‌వాడీ టీచర్ మృతి

**టీ మీడియా, డిసెంబర్ 12, సింగరేణి (కారేపల్లి) :** ఎన్నికల విధులు నిర్వర్తిస్తూ అస్వస్తకు గురైన అంగన్‌వాడీ టీచర్ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. సింగరేణి మండలం బాజుమల్లాయిగూడెం కు చెందిన అంగన్‌వాడీ టీచర్ వనపట్ల విజయకుమారి(51) అస్వస్తతకు గురీ కావటంతో ఆసుపత్రి కి తరిలించి చికిత్స ఇప్పిస్తున్నారు. పరిస్థితి విషమించటంతో ఆమె శుక్రవారం మృతి చెందింది. కుటుంబసభ్యులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. బాజుమల్లాయిగూడెం అంగన్‌వాడీ టీచర్‌గా పని చేస్తున్న వనపట్ల విజయకుమారి మొదటి విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న కొనిజర్ల మండలంలో ఈనెల 10 వ తేదిన ఎన్నికల విధులకు హాజరైంది. విధులు నిర్వహిస్తుండగా అస్వస్తతకు గురికావటంతో అమెను ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న విజయకుమారి పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందింది.



**పంచాయతీ ఆఫీస్ ఎదుట అందోళన**

అంగన్‌వాడీ టీచర్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బాజుమల్లాయిగూడెం పంచాయతీ ఆఫీస్ ఎదుట శవాన్ని ఉంచి అందోళనకు దిగారు. కుటుంబాన్ని అన్నిరకాల అదుకోవాలని వారు డిమాండ్ చేశారు. మృతదేహాన్ని అంగన్‌వాడి వర్కర్‌యూనియన్(ఏఐటీయూసీ) నాయకురాలు సీతామహాలక్ష్మి, ఉంగరాల సుధాకర్, భాగం వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకట్, ధన్‌రాజ్ లు సందర్శించి నివాళ్లు ఆర్పించారు.

## అక్రమ టాలెంట్ టెస్ట్‌పై ఫిర్యాదు

**- బంజారా జన సమితి ఆందోళన**

**టి మీడియా , డిసెంబర్ 12 , మహబూబాబాద్:** బంజారా జన సమితి రాష్ట్ర కమిటీ రీజోనెన్స్ విద్యాసంస్థ అక్రమంగా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్‌పై విద్యాశాఖ కార్యదర్శికి ఫిర్యాదు చేసింది. ఈరోజు విద్యాశాఖ జాయింట్ సెక్రెటరీ పుల్లారావు తో చర్చలు జరిపిన అనంతరం, కార్పొరేట్ విద్యా వ్యవస్థ చేస్తున్న దుర్మార్గాలపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల హక్కులను, తల్లిదండ్రుల ఆశలను కాపాడాలని రాష్ట్ర కమిటీ కోరింది.బంజారా జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె. గాంధీ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉందని, రేపు భవిష్యత్ తరాలు ఉన్నతంగా ఉండాలంటే ఇది అత్యవసరమని అన్నారు. ఈనెల 14న నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్‌ను రద్దు చేసి, రీజోనెన్స్ స్కూల్స్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి సూచించారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందినప్పుడే తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో ఉంటుందని ఆయన నొక్కి చెప్పారు. ప్రభుత్వం స్పందించకుంటే, తోటి సహచర సంఘాలతో కలిసి "ఐక్య కార్యాచరణ సమితి"గా ఏర్పడి రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని బంజారా జన సమితి హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో రాజు, రమేష్, రవి నాయక్, తిరుపతి నాయక్, రాజు నాయక్, గణేష్ నాయక్, హుస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు మూడు జాతీయ పురస్కారాలు




**-పురస్కారాలు అందుకున్న పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య**

**టి మీడియా,డిసెంబర్ 12,ఖమ్మం:**స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కు మూడు జాతీయ పురస్కారాలు లభించాయి. హైదరాబాద్ హైటెక్స్ లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ శుక్రవారం నిర్వహించిన ఆరవ జాతీయ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రిసోర్సెస్ టెక్ ఎక్స్పో -2025 పురస్కారాల ప్రధానోత్సవాల కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మూడు జాతీయ పురస్కారాలను అందుకున్నారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు స్కూల్ ఎక్సలెన్సీ పురస్కారం, ట్రయిల్ బ్లేజర్ పురస్కారం, పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య కు బెస్ట్ ఎడ్యుకేషన్ నిస్ట్ పురస్కారం లభించాయి.ప్రముఖ బాలీవుడ్ నటుడు , వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆశిష్ విద్యార్థి చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మూడు జాతీయ పురస్కారాలను అందుకున్నారు. 13 ఏళ్ళుగా పాఠశాల విద్యార్థులను ఆటపాటలతో , సృజనాత్మకతతో తీర్చిదిద్దుతున్నందుకు గాను , పాఠశాలలో విద్యార్థులకు పలు విద్యా వనరులతో విద్యా బోధన అందిస్తున్నందుకు గాను, చిన్నారుల విద్య పట్ల అంకితభావంతో కృషి చేస్తున్నందుకు గాను ఈ జాతీయ పురస్కారాలు లభించాయి. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పురస్కారంతోపాటు , కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య కు ఉత్తమ విద్యాసంస్థ నిర్వాకునిగా పురస్కారం అందుకున్నందుకు పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల తల్లిదండ్రులు, పలు విద్యాసంస్థల కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు.



# కాంగ్రెస్ దే పై చేయి

**-సర్పంచిలు కాంగ్రెస్ 9, బిఆర్ఎస్ 4**

**-మండలాధ్యక్షుని గ్రామంలో బిఆర్ఎస్ విన్.**

**టి మీడియా ,డిసెంబర్ 12 ,ఇనుగుర్తి:**మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం లో 13 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఎన్నికల ప్రక్రియలో 2 గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు



ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నిర్వహించిన ఎలక్షన్లో మరో 6 గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది.ఒకచోట కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి గెలుపొందడంతో 9 గ్రామాల్లో గెలుపొంది కాంగ్రెస్ పై చేయిగా నిలిచింది.4 గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు.

**కాంగ్రెస్ నుంచి సర్పంచులు..**

ఇనుగుర్తి మేజర్ గ్రామపంచాయతీలో తమ్మడపల్లి కుమార్,చిన్ననాగారం చెడుపాక సుజాత,మీట్య తండా భూక్య చిన్ని, లక్ష్మీపురం ముదిరెడ్డి కళావతి,లాలు తండా భూక్య లక్ష్మి, తారా సింగ్ తండా నునావతు బద్రు, రాము తండా భూక్య మీటు(ఏకగ్రీవం), పాత తండా ఇస్లావత్ నరేష్( ఏకగ్రీవం) పెద్ద తండా బానోతు రేణుక(కాంగ్రెస్ రెబల్).

బిఆర్ఎస్ సర్పంచులు:కోమటిపల్లి మద్దెల బిక్షపతి,చీన్య తండా జాటోత్ హరిచంద్,అయ్యగారి పల్లి మలిశెట్టి శోభన్,చిన్న ముప్పారం రాయలి భవాని గెలుపొందారు.

**మండలాధ్యక్షుని గ్రామంలో బిఆర్ఎస్ విన్**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ స్వగ్రామమైన కోమటిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ ఘన విజయం సాధించింది.మద్దెల బిక్షపతి తమ సమీప అభ్యర్థి మాజీ సర్పంచ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆర్ఎంపీ వైద్యులు రావుల మల్లేశం ను ఓడించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని గ్రామంలో పార్టీ ఓటమి పాలవడంతో మండలంలో చర్చనీయాంశమైంది.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

## జనంసాక్షి విలేకరి కి మాతృవియోగం



**టీ మీడియా, డిసెంబర్ 12, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు గుడెల్లి శ్రీనివాసరావుకు శుక్రవారం మాతృవియోగం కల్గింది. గుడెల్లి సోమమ్మ(85) వృద్ధాప్య అనారోగ్యంతో బాధపడుతుంది. పరిస్థితి విషమించి అమె మృతి చెందారు. మృతురాలికి కుమారుడు గుడెల్కి శ్రీనివాసరావు జనం సాక్షి విలేకరిగా పని చేస్తుండగా ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సోమమ్మ మృతదేహాన్ని కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి నివాళ్లు ఆర్పించారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి
## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ
## చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**టి మీడియా, డిసెంబర్12 , ఖమ్మం:** రెండవ విడత జరిగే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కోరారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఒక్కసారి ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.. రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ,9 రోజుల్లో 9 వేల కోట్ల పెట్టుబడి సాయం,సన్న వడ్లకు 500 రూపాయల బోనస్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇల్లు,కోత్త రేషన్ కార్డులు వంటి కీలక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నాయని తెలిపారు.. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## హొటల్ పై పెట్రోల్ తో దాడి..

## నిప్పంటించిన దుండగులు

**టి మీడియా,డిసెంబర్ 12,ఖమ్మం క్రైం, టీ మీడియా :** నగరంలోని ఇల్లెందు రోడ్డు మొగిలి పాపిరెడ్డి కన్వెన్షన్ హాల్ సమీపంలోని సేటు హొటల్ పై గుర్తు తెలియని దుండగులు గురువారం అర్ధరాత్రి పెట్రోల్ పోసి నిప్పంటించేందుకు యత్నించారు. అర్బన్ పోలీసులు, హొటల్ యజమాని కాటేపల్లి జనార్ధన్ కథనం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున రోజువారిగా హొటల్ తెరిచేందుకు హొటల్ యజమాని జనార్ధన్ రాగా అప్పటికే షట్టర్ కాలి మసిబారి ఉండడంతో అగ్ని ప్రమాదం జరిగినట్టుగా గుర్తించి డైయల్ 100కి ఫోన్ చేశాడు. హొటల్ వద్దకు చేరుకున్న అర్బన్ పోలీసులు పరిశీలించగా అక్కడ పడేసి ఉన్న పెట్రోల్ బాటిల్ ని గుర్తించారు. గిట్టని వారు ఎవరో పెట్రోల్ పోసి నిప్పంటించి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో షాప్ షెట్టర్ తో పాటు సుమారు 20000 రూపాయలు విలువ చేసే బస్తాలు, వాటర్ బాటిల్స్ దహనమైనట్లు బాధితుడు జనార్ధన్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. వాటర్ బాటిల్స్ పగిలి నీరు పోవడంతో మంటలు గది మొత్తం వ్యాపించకుండా అదుపు చేసి ఉంటాయని లేకుంటే ఆస్తి నష్టం పెరిగేదని బాధితుడు వాపోయాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





## శోభన్ బాబుకు మహేష్ గౌడ్ అభినందన

**టి మీడియా, డిసెంబర్ 12 ,ఇనుగుర్తి:**ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్(ఏఐసీసీ) జాతీయ కోఆర్డినేటర్ గా నియమించబడిన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన భూక్య శోభన్ బాబును టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ శుక్రవారం హైదరాబాదులో అభినందించారు.ఆదివాసి సమాజ సమస్యలను దేశవ్యాప్తంగా సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు భుక్య శోభన్‌బాబు అనుభవం, సామాజిక నిబద్ధత, యువతతో ఉన్న అనుసంధానం ఎంతో ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఆదివాసి సమాజ అభ్యున్నతికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, ఈ నియామకం ద్వారా ఆదివాసి యువతకు, నాయకత్వానికి కొత్త ఉత్సాహం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.



## ఎమ్మెల్యే ని కలిసిన సర్పంచ్ సదర్ లాల్

**టీ మీడియా, డిసెంబర్ 12, అశ్వాపురం,** జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలక్షన్లో గెలిచిన సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కలిసి శాలువాతో సన్మానం చేసిన అశ్వాపురం సర్పంచ్ సదర్ లాల్ , ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని సర్పంచ్ సదర్ లాల్ అశ్వాపురం గ్రామపంచాయతీ అభివృద్ధికై మాకు సహకరించాల్సిందిగా కోరడం జరిగింది కాగా శాసనసభ్యులు పాయం అశ్వాపురం గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటు చేస్తానని అలాగే సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులను గెలిపించినందుకు అశ్వాపురం మండల ప్రజలకు ఓటర్ మహాశయులకు ధన్యవాదాలు తెలిపారు.

## సింగరేణి లో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**టీ మీడియా, డిసెంబర్ 12, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి క్రాస్ రోడ్ లోని 33/11 కేవీ కారేపల్లి సబ్ స్టేషన్, చీమలపాడు సబ్ స్టేషన్ నందు మరమ్మతులు కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సబ్ ఇంజనీర్ జి.ప్రీతి , డి రాజేశ్వరి లు తెలిపారు.11 కె వి ఫీడర్ పరిధిలోని కారేపల్లి సబ్ స్టేషన్ లో గల అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉదయం 9.00 గంటల నుండి 11.00 గంటల వరకు(2 గంటలు) చీమలపాడు సబ్ స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు మధ్యాహ్నం 12.00 గంటల నుండి 2.00 గంటల వరకు (2 గంటలు) విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని సబ్ ఇంజనీర్లు కోరారు.

## సింగరేణి మండలానికి చేరిన బ్యాలెట్ బాక్స్‌లు

**టీ మీడియా, డిసెంబర్ 12, సింగరేణి (కారేపల్లి):**మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా సింగరేణి మండలానికి బ్యాలెట్ బాక్స్‌లు శుక్రవారం చేరుకున్నాయి. ఉదయం జిల్లా అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక వాహనములో బయలుదేరిన బాక్స్‌లు మండల కేంద్రానికి చేరుకున్నాయి. వాటిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌గా ఏర్పాటుచేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్ట్రాంగ్ రూములో స్ట్రాంగ్ రూములో భద్రపరిచారు. బ్యాలెట్ బాక్స్‌లను స్వీకరించిన మండల ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ ఎన్నికల ఏర్పాట్ల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎన్నికల సిబ్బంది హాజరై అవసరమైన ఏర్పాట్లను పూర్తిచేశారు. ఈనెల 17వ తేదీన జరగనున్న పోలింగ్‌కు సంబంధించి అన్ని చర్యలు వేగవంతం చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మండలంలో ఎన్నికల వాతావరణం మళ్లీ చురుగ్గా మారింది.



# న్యూ లక్ష్మీపురం కోసం సేవకే అంకితమైన నాయకత్వం

**టీ మీడియా, డిసెంబర్ 12, ముదిగొండ :**న్యూ లక్ష్మీపురం ప్రజల అభిలాషలను నెరవేర్చే నాయకత్వంగా భారత రాష్ట్ర సమితి సర్పంచ్ అభ్యర్థి మోహమ్మద్ సలీమున్నిసా బేగం ముందుకు వస్తున్నారు. కత్తెర గుర్తుకే మన ఓటు అంటూ గ్రామంలో ప్రజల మద్దతు ఊపందుకుంటోంది.గ్రామాభివృద్ధి కోసం హామీల పర్వం మొదలైంది. ఉపాధ్యాయ వృత్తి వదిలి పూర్తిగా ప్రజాసేవలోకి వచ్చిన పంతులు రెహమాన్ తనయుడు ఖాసీం బాబు గ్రామానికే అంకితభావంతో పని చేయడానికి సిద్ధమై ఉన్నారు.

**ఖాసీం బాబు హామీలు**

నిరుపేదలకు ఇల్లు – పంతులమ్మ పేరు మీద సేవా సంకల్పం ఇందిరమ్మ ఇళ్లు రాకపోయినా%ొ% "నా తల్లి పేరుతో నేనే ఒక ఎకరం పొలం అమ్మి అయినా ఇళ్లు లేని నిజమైన నిరుపేదలకు ఇల్లు కట్టిస్తా" అని బాబు ప్రజలముందు మాటిచ్చారు. తమ కుటుంబం మీదే భారం పెట్టి ప్రజల కోసం ధైర్యంగా ఇచ్చిన ఈ హామీ గ్రామంలో చర్చనీయాంశమైంది.లి

కోదండ రామాలయానికి గౌరవప్రదం గత పాలకులు ఐదు సంవత్సరాల పాటు కనీసం రంగులు కూడా వేయనటంతో నిర్లక్ష్యం ఎదుర్కొన్న కోదండ రామాలయం గురించి బాబు స్పష్టంగా చెప్పారునన్ను గెలిపించిన వెంటనే దేవాలయానికి కొత్త రంగులు, అందమైన రూపు తీసుకొస్తానని అన్నారు.

**ఆరోగ్యం అందరికీ - గ్రామంలోనే సేవ**

వృద్ధులు, వికలాంగుల కోసం ప్రతి ఆరు నెలలకోసారి హెల్త్ క్యాంప్‌ను గ్రామంలోనే నిర్వహిస్తా అని హామీ ఇచ్చారు. గ్రామంలోనే వృద్ధులకు వికలాంగులకు దగ్గరే వైద్యసేవ లభించాలని అన్నది ఖాసీం బాబు అభిప్రాయం.

**ప్రజల కోసం పుట్టిన నాయకత్వం**

ఉపాధ్యాయ వృత్తి వదులుకొని గ్రామ సమస్యల కోసం అడుగు అడుగు కదులుతున్న గత కొన్నేళ్లుగా గ్రామంలో ఎంతో మందికి ఎన్నో రకాలుగా సాయం చేసిన ఖాసీం బాబు సలీమున్నిసా బేగం అభ్యర్థిత్వానికి బలంగా నిలుస్తూ, గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లే పేదవాడి కష్టాన్ని కత్తిరించే కత్తెర గుర్తుకు గ్రామస్తులు భరోసాగా నిలుస్తున్నారు.

**అభివృద్ధి, సేవ, విశ్వాసం కోరే ఓటు సలీమున్నిసా బేగంకే**

గ్రామ భవిష్యత్తు మీ ఓటుతో ప్రారంభమవుతుంది.



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్, భారత రాష్ట్ర సమితి మండల ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు గౌడ్, మాజీ ఎంపీటీసీ నానబాల కిరణ్ మాధవి,గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం కుమారస్వామి గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు మోరం పాపారావు,బత్తుల చిన్న బాలయ్య, మార్తి నాగరాజు యాదవ్,నక్కని కోటయ్య,పెద్దపొంగు బాబు,గడ్డం చిన్న చందర్ రావు, షేక్ నబీ సాహెబ్,పొడుగు శ్రీను,నజీర్, భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవే ధ్యేయంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కందుల బాలచందర్ పరుగులు



**టీ మీడియా, డిసెంబర్ 12, ముదిగొండ :** వెంకటాపురం గ్రామంలో సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కందుల బాలచందర్ ప్రజల మధ్య మంచి పేరు సంపాదించుకున్నారు. ఆపదలో ఉన్నవారికి తక్షణంగా సహాయం అందించడం ఆయనకు అలవాటుగా మారింది. గ్రామంలో ఎవరి దగ్గర ఆయన పేరెత్తినా "మంచి మనసున్న వాడు%ొ% చేయూత కోసం ఎప్పుడైనా ముందుంటాడు" అన్న స్పందనే వినిపిస్తుంది.తరతరాలుగా సాగుతున్న సేవా పరంపరబాలచందర్ కుటుంబంలో ప్రజా సేవ అనేది ఎన్నాళ్లుగానో కొనసాగుతున్న పంథా. గతంలో ఆయన తండ్రి, తాతయ్యలు గ్రామంలోని పేద కుటుంబాల కోసం రెండు ఎకరాల భూమిని దానం చేసిన విషయం ఇప్పటికీ గ్రామ పెద్దలు గుర్తుచేసుకుంటారు. అదే ధోరణిని కొనసాగిస్తూగ్రామంలో ఇళ్లులేని నిరుపేదలకు రూ. 2 కోట్ల విలువైన భూమిని 100 గజాల చొప్పున ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు బాలచందర్ ప్రకటించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

**నిత్యసేవలో ముందుండే**

ప్రతి ఏడాది పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, బల్లలు అందించడం, మృతుల కుటుంబాలకు నగదు, బియ్యం సహాయం అందించడం, రోడ్డు ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితుల్లో వెంటనే స్పందించడ,ఇలా గ్రామంలో అవసరం వచ్చిన ప్రతిసారీ బాలచందర్ ముందుగా నిలుస్తారని గ్రామస్థులు అంటున్నారు. గ్రామ పెద్దలు కూడా "మన గ్రామంలో ఎవరైనా ఇబ్బంది పడితే మొట్టమొదట గుర్తుకు వచ్చే వ్యక్తి బాలచందర్" అని పేర్కొన్నారు.

**ప్రజలే నా బలం బాలచందర్**

నాకు ఉన్నదంతా ప్రజల కోసమే. నలుగురికి పనికొస్తే అదే నాకు సంతృప్తి. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధికి కృషి చేస్తాను" అని కందుల బాలచందర్ తెలిపారు.

**ప్రజల్లో మంచి స్పందన**

తన సేవలు, దాతృత్వం, అందరికీ అందుబాటులో ఉండే స్వభావం కారణంగా ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఎన్నికల సందర్భంలో ఆయన పట్ల సమాజంలోని వివిధ వర్గాల్లో సానుకూలత పెరుగుతోంది. గ్రామ పెద్దలు కూడా "మన గ్రామానికి నిజంగా అండగా నిలిచే వ్యక్తి బాలచందర్ మాత్రమే" అని అభిప్రాయపడుతున్నారు.

## సైన్స్ ఫెయిర్ విజయవంతానికి కృషి చేయండి

సైన్సు ఎగ్జిబిట్ల పంపడం కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ గూగుల్ ఫారం ని పంపడం జరిగిందని ఈ రిజిస్ట్రేషన్ ఫారం లింకుని 18వ తేదీ రాత్రి వరకు పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా ఎలాంటి ఆఫ్లైన్ ఎంట్రీలు మరియు స్పాట్ ఎంట్రీలు ఉండవని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, సీఎంవో ప్రవీణ్ కుమార్, జి సి డి ఓ రూబి డీసీబీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, సైన్స్ ఫెయిర్ కార్యనిర్వాహక సభ్యులు శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారులుశైలజాలక్ష్మి, శ్రీనివాసరావు, రాములు, వెంకటేశ్వర్లు, వీరస్వామి,మురళీ మనోహర్ రావు ప్రధానోపాధ్యాయుల సంఘం బాధ్యులు, వివిధ యూనియన్ల రాష్ట్ర , జిల్లా కమిటీ బాధ్యులు మరియు, సబ్జెక్టు ఫోరంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కమిటీ కన్వీనర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటర్లు లేని చోట

ఎవరూ లేనప్పుడు అక్కడ పంచాయతీ సెక్రటరీ ఎందుకని ఇలాంటి ఎన్నో చిక్కు సమస్యలు జనం మదిలో మెదులుతున్నాయి.

**రామవరంలో అద్దెకు ఉంటున్నాం : రాంబాబు**

మేమంతా రామవరంలో ఉంటున్నాం. మా ఓట్లు మాత్రం వెంకటేష్ ఖని పంచాయతీలో ఉన్నాయి. అసలు ఏ ఒక్కరు కూడా లేని గ్రామంలో ఎన్నికలు నిర్వహించడం విడ్డూరంగా ఉంది. ఒకవేళ గెలిచిన అభ్యర్థి జన నివాసం లేని గ్రామంలో ఏం అబివృద్ధి పనులు చేయిస్తాడు. అధికారులు అన్ని విషయాలు ఆలోచించి ఎన్నికలు రద్దు చేస్తే బాగుండేది.

**పంచాయతీ సెక్రటరీ వివరణ**

సర్పంచ్ స్థానానికి ముగ్గురు, వార్డుకు పది మంది సభ్యులు పోటీ పడుతుండగా ఒక వార్డు ఏకగ్రీవమైంది. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 14వ తేదీ ఆదివారం నాడు జరిగే పంచాయతీ ఎన్నికలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను సింగరేణి యాజమాన్యమే బస్సులు ఏర్పాటు చేసి ఓటు వేసేందుకు తరలిస్తారని చెబుతున్నారు.

కాగా మూడేండ్ల క్రితం నుండే ఇక్కడ జనం లేనపుడు ఓట్లు ఎందుకు షిఫ్ట్ చేసుకోలేదని అడగగా వారి వద్ద సమాధానం లేదు.

## ఎన్నికల పకడ్బందీ ఏర్పాట్లు

రెండు వేలకుపైగా ఓటర్లు ఉన్న జగన్నాథపురం, నరసాపురం, పెద్దిరెడ్డిగూడెం, వినాయకపురం, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట తదితర ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించాలని ఆదేశించారు. కౌంటింగ్ హాళ్లలో అవసరమైనన్ని టేబుళ్లు ఏర్పాటు చేసి ప్రక్రియను సజావుగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆదివారం పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ జరుగనున్నందున, ఓటర్లలో అవగాహన పెంచేందుకు పంచాయతీ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున పోలింగ్ అనంతరం ర్యాలీలు, విజయోత్సవాలు నిర్వహించేందుకు అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి భోజనం, తాగునీరు, రవాణా వంటి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూజిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, రెండవ విడత ఎన్నికలు పూర్తి శాంతి భద్రతల మధ్య జరగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. పోలీసులు, ఎన్నికల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ ముగిశాక కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## రెండవ విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా వినియోగించుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతి కమిటీ కన్వీనర్ మరియు సభ్యులు వారి వారి విధులు బాధ్యతలు తెలుసుకొని మసులుతూ జాగ్రత్తగా ఉండాలని మొత్తం మీద ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా విద్యార్థులకు ఒక శాస్త్రీయ ఆలోచన దృక్పథం పెంపొందించ చేయడంలో సైన్స్ ఫెయిర్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని కోరారు.